
# ప్రజల సహకారంతోనే నియోజకవర్గ అభివృద్ధి





ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 03 | నవంబరు, 2025 | పేజీలు :06


# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజాపక్షం/సంగెం:** ఈగలు, దోమల బెడద లేకుండా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం సంగెం మండలంలోని గవిచర్లలో గల తెలంగాణ బాలికల మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఈగలు, దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల్లో గల ముళ్ల పొదలను తొలగించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టెలో వేయాలని కలెక్టర్ విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాలలో కావలసిన సదుపాయాల గురించి విద్యార్థులు కలెక్టర్ దృష్టికు తీసుకోరగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డిబిసిడిఓ పుష్పలత, తహసీల్దార్ రాజ్ కుమార్, వార్డెన్, తదితరులు ఉన్నారు.



# రైతుల ప్రయోజనార్థం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారద



**ప్రజా పక్షం/నెక్కొండ:** రైతుల కష్టానికి తగిన విలువ లభించేలా ప్రభుత్వ ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ ద్వారా నెక్కొండ మార్కెట్‌లో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల పంటకు సరైన మద్దతు ధర లభించేలా అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రారంభించిన ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని, మధ్యవర్తుల చేతుల్లో నష్టపోకుండా పంటను నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే తేలవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు మద్దతు ధర చెల్లింపులో పారదర్శకత, వేగం కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, రైతులు ధాన్యం, మొక్కజొన్నను ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయిస్తే తక్షణ చెల్లింపులు జరుగుతాయన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రాంరెడ్డి, ఆర్డీవో ఉమారాణి, టీపీసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజీత్‌రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ వైస్ ఛైర్మన్ ఎడ్ల నరేశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్, లావుడ్య తిరుమల్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, ఉపాధ్యక్షుడు పొలిశెట్టి భాను, గరికపాటి హన్మంతరావు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నర్సంపేట ఏజీపీ బండి శివ, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, బొమ్మెరబోయిన రమేశ్, కున్‌సోత్ నైజాం, కొత్తపల్లి రత్నం, మాజీ ఎంపీటీసీ బండారుపల్లి శ్రీనివాసరావు, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపత్రి నాగేంద్రమ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రామారపు శిరీష, రాము, నేతుల సారంగం, తాళ్లపెల్లి భాస్కర్, చెన్నకేశవులు, గంధం రాజు, గంధం సుధాకర్, మేడిద సంజీవరెడ్డి, రావుల రాజు, బానోతు శ్రీధర్, వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడకండి, అండగా ఉంటాం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మొంత తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులు ఎవరు అధైర్య పడరాదని ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని మండలంలోని గుమ్మడివెల్లి గ్రామంలో ఎమ్మెల్యే వ్యవసాయ అధికారులుతో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రెండు రోజుల క్రితం ముంత తుఫాను ప్రభావంతో వరి, పత్తి, మిరప తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఎవరు అధైర్య పడరాదని ప్రభుత్వం తరపున అండగా ఉంటామని అన్నారు. మన రైతులు అనేక కష్టాలు పడి పండించుకున్న పంట ఒక్క రాత్రిలో తుఫాన్ వల్ల నాశనం అయిందని అన్నారు. రైతుల చెమట చుక్కల విలువ తెలిసిన ప్రభుత్వం మనది. తుఫాన్ తో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని మన ధైర్యాన్ని కల్పించారు. మర్చిపోకుండా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు.రైతులకు ధైర్యం చెబుతూ,సమగ్ర పంట నష్టం సర్వే చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. త్వరిత గతిన పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం వద్దకు నివేదిక పంపి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతకుముందు తుఫాన్ ప్రభావిత రైతులతో ఎమ్మెల్యే ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు విన్నారు. ప్రభుత్వం పక్కా రైతు బాటలో ఉందని, రైతు కష్టానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ముంపు ప్రభావిత ప్రాంతాల్లో నష్టంపై త్వరగా సర్వే




ఆదివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలోని ముంపునకు గురైన పలు కాలనీల్లో జరిగిన ఇండ్లు, ఇంట్లోని సామగ్రి, వాహనాలు, తదితరాలకు నష్టం వాటిల్లగా ప్రభు త్వం నుండి పరిహారం అందించేందుకు ప్రాథమిక అంచనాకు సర్వే బృందాలు ముంపు కాలనీల్లో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నాయి.సర్వే బృందాలు ఉదయం 8 గంటల నుండి వరద ముంపునకు గురైన కాలనీల్లో ఇంటింటికి చేరుకుని ఆన్లైన్ యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు.

# త్వరలో ప్రారంభం కానున్న ఆధునిక జిమ్ సెంటర్




**ప్రజాపక్షం/ ఎల్కతుర్తి:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి గ్రామ యువతకు మోరల్ బూస్ట్ ఇవ్వడానికి కొత్త శకం ప్రారంభమవుతోంది. ఎల్కతుర్తి గ్రామపంచాయతీ ఆవరణంలో ఆధునిక సదుపాయాలతో కూడిన జిమ్ సెంటర్ ఏర్పాట్లు పూర్తయ్యాయి.గ్రామ ప్రజల ఆవశ్యకతను గుర్తించి హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 5 లక్షలు రూపాయలు మంజూరు చేయగా, ఆ నిధులతో జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి కీలకపాత్ర పోషించారు.యువత శారీరక ధృఢత్వం ఆరోగ్య పరిరక్షణ క్రీడాస్ఫూర్తి పెంపు దృష్ట్యా ఈ జిమ్ సెంటర్ గ్రామానికి మేలుచేసే కార్యక్రమంగా నిలవనుంది అని, త్వరలోనే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతులతో జిమ్ సెంటర్ ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో ఆధునిక పరికరాలతో రూపుదిద్దుకుంటున్న ఈ జిమ్ సెంటర్ యువతకు ప్రేరణగా, ఆరోగ్యాభివృద్ధికి దోహదం చేస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, హనుమకొండ జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు, శనిగరపు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ సిద్ది పేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మంద సుమన్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోడిశాల రాజయ్య, గూడెల్లీ నవీన్ కుమార్, మంద రాజేష్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** మండలంలోని మడిపెల్లి శివారులోని సోమారపుకుంట తండ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రాజ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు దళారుల చేతుల్లో మోసపోయే అవకాశం ఉందన్నారు. తండా నుండి మడిపెల్లికి వరి ధాన్యాన్ని తీసుకురావాలంటే గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మోంథా తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారం అందించాలని కోరారు.

## వికలాంగులకు సామాగ్రి పంపిణీ




**ప్రజాపక్షం/ తొర్రూరు :** జన వికాస ఆధ్వర్యంలో పట్టణ కేంద్రం లోని కేర్ అండ్ షేర్ కార్యక్రమంలో భాగంగా చదువుకునే నిరుపేద కుటుంబానికి చెందిన 15మంది వికలాంగ విద్యార్థులకు ఒకొక్కరికి రూ.3వేల విలువ చేసే విద్యా సామాగ్రి, నిత్యావసర సరుకులు, కిట్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జన వికాస సెంటర్ మేనేజర్ వై.రమ మాట్లాడుతూ వికలాంగులమని బాధపడకుండా ఆత్మ విశ్వాసంతో లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని అన్నారు. జన వికాస మీకు అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తుందని చెప్పారు. ఈ అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ ఎం.రమ, జె.శైలజ, ఎం.శోభ, ఎం.సరిత, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హేమచలంలో మహిళలకు వాయినం



**ప్రజాపక్షం/మంగపేట:**తెలంగాణలో రెండవ యాదగిరిగుట్ట గా పిలువబడే మండలంలో అతి పురాతన ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు శ్రీ హేమాచల శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్బంగా దేవాలయంలో సోమవారం మహిళలకు వాయినం (జాకెట్ ముక్కలు తమలపాకు పోక ఖర్జురా గాజులు) ప్రమీదలు దేవాలయ కార్యనిర్వాహరణ అధికారి రెవెల్లి మహేష్ ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ అందజేశారు. కార్తీక మాసం వేడుకలు ఆదివారం సెలవు దినం కావడంతో ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకల ఏర్పాట్లు ఆలయ ఈఓ చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ, పవన్ కుమారచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీ సభను విజయవంతం చేయాలి

### మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్



**ప్రజాపక్షం/ తొర్రూరు :** రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల ఛలో ఢిల్లీ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం తొర్రూరు మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు అనపర్తి నగేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేశ్‌తో కలిసి అశోద భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాం స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద, ఎజెండాకు పాలకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలనే లక్ష్యంతో భారత రాజ్యాంగంపై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారని, రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. పార్లమెంట్‌లకు అంబెద్కర్ పేరు పెట్టాలని, జాతీయ స్థాయిలో మాల, మహార్, అనుబంధ కులాల సర్వోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు మహేశ్ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15 నుండి 20శాతానికి పెంచాలని, దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎనమాల రాకేశ్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, నాయకులు ఎనమాల అంజయ్య, ప్రభాకర్, రమేశ్, రాము, ధర్మయ్య, అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బానాల సంజీవ, రవి, విజయ్, మహేందర్, యాకూబ్, బన్నీ, ఏకాంతం, అబ్బులు, రమేశ్, వరుణ్, లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళు కార్తీక దీపోత్సవానికి ఆలయ నిర్వాహకులకు ఆహ్వానం




**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రం లోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 5న బుధవారం సాయంత్రం కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించే కార్తీక దీపోత్సవానికి కోట గుళ్ళు ఆలయ నిర్వహకులు పరకాల లలిత లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి రాజేశ్వరప్రసాద్ దంపతులను, కోట గుళ్ళు గోశాల నిర్వాహకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం ఆహ్వానించింది. గత 13 సంవత్సరాలుగా ఆలయంలో నిర్వహించే దీపోత్సవానికి డాక్టర్ దంపతులు తమ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు.

## టెంట్ హౌస్ నూతన కమిటీ అధ్యక్షుడిగా హర్ష



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం టెంట్ హౌస్ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఆదివారం తాళ్లపల్లి హర్షవర్ధన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీలో కొన్ని నియమ నిబంధనలు పెట్టుకున్నారు. గణపురం మండలంలో ఏ ఫంక్షన్ అయినా గణపురం మండలానికి చెందిన టెంట్ హౌస్ నిర్వాహకులు మాత్రమే టెంట్లు వేయాలని తెలిపారు. ఎవరైనా వేరే మండలాలకు చెందిన వారు వస్తే విధించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఇమ్రాన్ పాషా, కార్యదర్శిగా ఎండి పాషా, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, సభ్యులుగా జితేందర్, పంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పదవిలో కొనసాగే నైతిక అర్హత రేవంత్‌రెడ్డికి లేదు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సీఎం పదవిలో కొనసాగే నైతిక అర్హత రేవంత్‌రెడ్డికి లేదని బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజిరెడ్డి అన్నారు. జఫర్‌గడ్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ అధ్యక్షతన ప్రజా రైతు సమస్యలపైన మండల కమిటి సమావేశం ఏర్పాటుచేయగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆపరేషన్ సింధూర్‌పైన అనుచిత వ్యాఖ్యలు చేసి కాంగ్రెస్ పార్టీకి పాకిస్థాన్‌పైన ఉన్న ప్రేమను నిరూపించుకున్నాడన్నారు. పూటకో పార్టీ మారే రేవంత్‌రెడ్డి అవసరం కోసం ఎంతకైనా దిగజారుతారు అనేది జగమెరిగిన సత్యమన్నారు. ఈనెల 6వ తేదీన బీజేపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపైన 24 గంటలపాటు ఏర్పాటుచేస్తున్న నిరాహార దీక్షకి ఎక్కువ సంఖ్యలో హాజరుకావాలన్నారు. మాజీ మండల అధ్యక్షులు మదన్‌మోహన్, నాయకులు తిరుపతిగౌడ్, చిరంజీవి, రాజుగౌడ్, సాయి రామ్, రాజు, పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలోని వరి పంటలు తీవ్రంగా నష్టపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గోవర్ధనగిరి గ్రామంలో పంట నష్టపోయిన రైతులను స్టేషన్‌ఘనపూర్ ఏడీఏ వసంత, మండల వ్యవసాయాధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన పంట నష్టాన్ని ఆమె అంచనా వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్ట పరిహారాన్ని అందిస్తుందని ఆమె రైతులకు భరోసా కల్పించారు. వరి, పత్తి పంటల నష్టాన్ని, పంటల వివరాలను గ్రామాల వ్యవసాయాధికారుల ద్వారా నివేధికలు తెప్పించుకుని ప్రభుత్వానికి నివేధిక అందిస్తామన్నారు. పంట నష్టాన్ని పరిశీలించిన వారిలో వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్, రైతులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ




**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండలం లోని చేల్పూరు గ్రామంలో ఇటీవల మరణించిన బీరెల్లి లక్ష్మి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. సొసైటీ వైస్ చైర్మన్ కావటి రవీందర్, మాజీ సర్పంచ్ కొత్త ప ద్మ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి సుధర్మ మలహాల్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు దారకొండ శంకర్, దారకొండ నాగరాజు, కంచర్ల కుమార్, బీరెల్లి సంజీవ, బీరెల్లి నరేష్, బాణాల రాజు, ఎన్నమల్ల నవీన్, పైడిమల్ల రాజకుమార్ లు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.

## వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/గణపురం:**ఆదివారం గుర్రంపేట గ్రామంలో గణపురం మండల బిఆర్ఎస్ యూత్ నాయకుడు మార్క సాయి గౌడ్ దీప్తిల నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించిన గణపురం మండల బిఆర్ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, నగరంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ఈడబోయిన సంతోష్,యూత్ నాయకులు ఎండీ. ఇమ్రాన్, ఎండీ.వాజిత్, చక్రి, అభి, నిఖిల్, హాఫీజ్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన టిపిపిసి వైస్ ప్రెసిడెంట్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని చిన్నమడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ కూతురు సారీ ఫంక్షన్ వేడుక కార్యక్రమం జనగామ జిల్లా కేంద్రంలో జరుగగా ఈ వేడుకకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, సీనియర్ నాయకులు రామచంద్ర నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండంలోని ఏకే తండా బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు హలావత్ రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం మృతుని చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి రూ.65వేల ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకార కుటుంబానికి చెందిన మారోజు భీష్మాచారి (అంధుడు) ఉపేంద్ర దంపతుల కూతురు జ్యోతి వివాహానికి రూ.65వేల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం సభ్యులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బ్రహ్మాచారి, శ్రీనివాసచారి, చక్రపాణి, ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు రాజు, శ్రీరాములు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు. .

# సమగ్ర శిక్ష (వృత్తి విద్య) ఆధ్వర్యంలో జాబ్ మేళా విజయవంతం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఎస్పీడి నవీన్ నికోలస్ నేతృత్వంలో సమగ్ర శిక్ష వృత్తి విద్య విభాగం ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా హైదరాబాద్‌లోని జడ్‌పీహెచ్‌ఎస్ ఉప్పల్ కలాన్ పాఠశాలలో ఎన్ ఎస్ క్యూ ఎఫ్ వృత్తి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించారు. 201516 విద్యా సంవత్సరంనుంచి వృత్తి విద్య తెలంగాణ రాష్ట్రంలోని 409 ప్రభుత్వ పాఠశాలల్లో విజయవంతంగా అమలవుతూ, విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించే విధంగా వివిధ ట్రేడ్లు, నైపుణ్య ఆధారిత కోర్సులను అందిస్తోంది.ఈ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వృత్తి ట్రేడ్లలో శిక్షణ పొందిన 1,200 మందికి పైగా విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఈ మేళాలో 35 ప్రసిద్ధ కంపెనీలు ఉద్యోగ అవకాశాలను అందించాయి. వీరిలో 250 మందికి పైగా విద్యార్థులు వివిధ రంగాలలో ఎంపికయ్యారు. అందులో 120 మంది విద్యార్థులు నెలకు రూ. 15,000 నుండి రూ. 27,000 వరకు వేతన ప్యాకేజీలతో ఉద్యోగ ఆఫర్లను పొందారు.ఈ కార్యక్రమానికి ఎఎస్ పీడీ రాధా రెడ్డి, జేడీ వెంకటనర్సమ్మ, వృత్తి విద్య రాష్ట్ర సమన్వయకర్త నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థులతో, ఎంప్లాయర్లతో మాట్లాడి, సమగ్ర ఏర్పాట్లను, ఉత్సాహభరితమైన పాల్గొనడాన్ని అభినందించారు. ఎంపికైన కొందరు విద్యార్థులకు స్వయంగా ఆఫర్ లెటర్లను అందజేశారు.ఈ మేళాలో ప్రముఖ సంస్థలు ఎన్‌ఈఎక్స్‌టీఏ, జియో, జెప్టో, టాటా వెస్ట్ సైడ్, యోస్టా రిలయన్స్, విజన్ ఇండియా, టాటా స్ట్రైవ్, కేఎఫ్ సీ, క్రీమ్ స్టోన్, రామోజీ ఫిల్మ్ సిటీ, హోటల్ పర్ణిక, మెడ్ ప్లస్, జస్ట్ డయల్, డిజీ టైడ్ తదితర సంస్థలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళా విజయవంతం కావడానికి ఆర్జేడీ, డీఈఓ, ఏఎంఓ, ఎంఈఓ, ఇతర అధికారులు కీలక పాత్ర పోషించారు. వారి కృషి, మార్గదర్శకత్వం, సమన్వయం వల్ల ఈ కార్యక్రమం సాఫల్యవంతంగా నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు. జేడీ మేడమ్, పోలీస్ శాఖ, ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది, మీడియా ప్రతినిధులకు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే జడ్‌పీహెచ్‌ఎస్ ఉప్పల్ కలాన్ ప్రిన్సిపాల్ శిరీష, పాఠశాల సిబ్బంది, వృత్తి సమన్వయకర్తలు, వృత్తి శిక్షకులు చేసిన సహకారం, కృషికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని విక్రయించాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని విక్రయించాలని పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్‌రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండల ఐకేపీ ఆధ్వర్యంలో తీగారం, సూరారం, తిమ్మంపేట, ఐకేపీ పాక్స్ ఆద్వర్యంలో హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్, తమ్మడపల్లి జి, ఓబులాపూర్, జఫర్‌గడ్, తిడుగు, కూనూర్ గ్రామాలలో మార్కెట్ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, స్టేషన్‌ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతోపాటు బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, రాజు, నాయకులు శ్రీనివాస్, యాదగిరి, కృష్ణమూర్తి, అయోధ్య, సత్యనారాయణ రెడ్డి, సతీష్, ఏపీఎం ఏవో చంద్రకుమార్, తహశిల్దార్ రాజేష్‌రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నర్సింగం, సూరారం కొనుగోలు కమిటీ మెంబర్స్ విమల, సునీత, రజిత, మౌనిక, తీగారం కొనుగోలు కమిటి మెంబర్స్ వెంకటమ్మ, బుజ్జమ్మ, రాజమ్మ, రేణుక, రజిత, ఏపీఎం కుమారస్వామి, సీసీలు నర్సింగం, పరుశరాములు, తార, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలు ఐక్యంగా ఉన్నపుడే రాజ్యాధికారం సాధ్యం



**ప్రజాపక్షం/కొడకండ్ల:** బిసిలు ఐక్యంగా ఉన్నపుడే రాజ్యాధికారం సాధ్యమని మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీసీల ఐక్యవేధిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ బీసీలు అందరు ఐక్యమై 42శాతం రిజర్వేషన్ దక్కించుకుని రాజ్యాధికారం పొందినపుడే బీసీ కులాలు లబ్ది పొందుతాయన్నారు.అదేవిధంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు నల్లా నర్సింహులు 32వ వర్ధంతిని ఈనెల 5న కడవెండి గ్రామంలో మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని కావున వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విజయవంతం చేసేలా అందరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకట్ యాదవ్, నాయకులు చంద్రశేఖర్‌గౌడ్, బ్రహ్మయ్య, మధుసూధన్, వెంకట నారాయణ, రవీందర్, శ్రీనివాస్, యాదగిరి, సతీష్, సోమన్న, సోమేశ్వర చారి, కనకయ్య, రమేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల నరసింహులు వర్ధంతి సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఈనెల 5వ తేదీన కడవెండి గ్రామంలో జరిగే నల్ల నరసింహులు 32వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు, అధికార ప్రతినిధి డాక్టర్ ఆవుల వెంకట్ యాదవ్ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల సహకారంతో నిర్వహించబడే నరసింహులు సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లన్న, చంద్రశేఖర్, బ్రహ్మయ్య, అశోక్, శివకుమార్, నరేష్, పవన్‌కుమర్, సోమయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంధ విద్యార్థులకు విందు కార్యక్రమం




**ప్రజాపక్షం/నెక్కొండ:** మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంటు కర్ణకంటి రాజేష్ తన పుట్టిన రోజు సందర్భంగా బ్లైండ్ స్కూల్ విద్యార్థులకు ఉపహారం, భోజనం, స్నాక్స్, అన్నదానం చేశారు. అలాగే వారికి అవసరమైన నిత్యావసర సరుకులు అందించారు. సమాజంలో వెనుకబడిన పిల్లలకు అండగా నిలిచి ఆనందాన్ని పంచుకున్నారు. విద్యార్థులకు టిఫిన్ పెడుతున్న కర్ణకంటి రాజేష్ రాష్ట్ర వ్యాప్తంగా పూర్వ వీఆర్‌ఏల న్యాయ పోరాటంలో ముందుండి కృషి చేసి వేలాది మందికి న్యాయం జరిగేలా చేశారు. తన కృషి, నిబద్ధతకు గుర్తింపుగా ఇటీవల వరంగల్‌మీదుగా ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందుకున్నారు. రాజేష్ సేవా భావాన్ని స్థానికులు, సహచరులు హృదయపూర్వకంగా అభినందించారు.

## గ్యాస్ లీక్‌తో చెలరేగిన మంటలు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్యాస్ సిలిండర్ (మొద్దు)లో ఉన్న పిన్ను సరిగ్గా పనిచేయక పోవడంతో గ్యాస్ లీకై మంటలు చెలరేగడంతో ఇంటి యజమానితోపాటు మరో చిన్నారికి తీవ్రంగా గాయాలైన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితుడు చిదురాల నర్సయ్య కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత నెల రోజుల క్రితం గ్యాస్ కొడకండ్ల శ్రీయాకూబ్ సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్ (మొద్దును) అందజేశారన్నారు. గ్యాస్ సిలిండర్‌కు రెగ్యులేటర్ అమర్చడంతో గ్యాస్ వాసన వస్తుందని గ్యాస్ వాసన రావడంతో రెగ్యులేటర్‌ను ఆఫ్ చేసేందుకు వెళ్లగా పక్కనే ఉన్న దేవుని గుడిలో దీపం వెలగడంతో లీకైన గ్యాస్ ఒక్కసారిగా అంటుకుని మంటలు చెలరేగాయన్నారు. దీంతో ఎవరికీ నష్టం వాటిల్లకూడదనే ఉద్దేశ్యంతో మంటలు చెలరేగుతున్నా గ్యాస్ సిలిండర్‌ను బయట పడేశానని తెలిపారు. దీంతో నర్సయ్యకు, చిన్నారి రిషికకు తీవ్రంగా గాయాలయ్యాయన్నారు. పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## నిత్యం ప్రజాసేవ చేసే పోలీస్‌కు ఆదరణ ఏదీ?

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** నిత్యం ప్రజాసేవ చేసే పోలీసులకు ఆదరణ కరువైంది. 24 గంటలూ కష్ట, నష్టాలకు ఓర్చి బందోబస్తు నిర్వహిస్తూ నిత్యం ప్రజా రక్షణకు పాటుపడుతున్న పోలీసులపై పట్టింపు లేకుండా పోయింది. తమ కుటుంబాలను వదిలి అహర్నిశలు ఆపదలలో, విపత్తు లలో, ప్రజా రక్షణలో అనునిత్యం కష్టపడే పోలీసులను ఆదుకునే వారు లేకుండా పోయారు. పోలీసులకు డ్యూటీలో రావాల్సిన డబ్బులు రాక నానా అవస్థలు పడుతున్నారు. ఇటీవల భారీ వర్షాల నేపథ్యంలో పలువురు పోలీసులు ప్రజలను ప్రమాదాల నుండి రక్షించి ప్రజల చేత శభాష్ అనిపించుకున్నారు. కానీ గత ఆరు నెలలుగా వారికి రావాల్సిన సరెండర్స్ రావడం లేదని వాపోతున్నారు. అలాగే ఇప్పటి వరకు 25 టీఏ లు రాలేదని, జీపీఎఫ్, పిఎస్ జీఎల్ఐ రాలేదని చెబుతున్నారు. గడిచిన 2 సంవత్సరాల నుండి దరఖాస్తులు పెట్టుకున్నా కనికరించడం లేదని పలువురు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పోలీసులు వాపోయారు. 24 గంటలు కష్టపడే తమకు ఆ మేరకు తమకు రావాల్సిన బెనిఫిట్‌లు అందడం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు, ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# విద్యార్థులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం




ప్రజాపక్షం/ములుగు:కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలపైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టివిల్ రవి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలోని జిల్లా అధ్యక్షులు జాగతి రవి తేజ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టివిల్ రవి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థులపైన ఎందుకు లేదని అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మీ పిల్లలకు ఉన్నతమైన చదువులను అందిస్తామని హామీలు ఇస్తూ ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, రియాంబర్స్‌మెంట్‌లు ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. అధికారంలోకి రావడం కోసం మాయమాటలు చెబుతున్నారు. ఉప ఎన్నికలపైన ఉన్న శ్రద్ధ ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులపైన ఎందుకు లేదని, స్కాలర్‌షిప్ రియాంబర్స్‌మెంట్‌పైన ఆధారపడి చదివే విద్యార్థులు పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా? కళాశాలలకు విద్యార్థులు వెళ్ళి సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే రియాంబర్స్‌మెంట్ మీరు కట్టాలని వేధిస్తున్న పరిస్థితి యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారనానరు. దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తు రోడ్లపైన పడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ల తెరిచి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలోని మంత్రి సీతక్క జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు వారి చదువులను దూరం అవుతున్న సంగతి వారికి ప్రత్యక్షంగా తెలుసునని, దీనిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లే విధంగా మంత్రులు పనిచేయాలని ఎంఎల్‌ఏలు ప్రజా ప్రతినిధులు దీనిపైన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు రావాల్సిన బకాయిలను విడుదల చేసే విధంగా వారు పని చేయాలని ఆకాంక్షించారు. లేనియెడల నాలుగవ తేదీ రోజున మంత్రి సీతక్క ఇళ్లను ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు, నాయకులు చంటి, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 15న జిల్లాలో ప్రత్యేక లోక్ అదాలత్

### వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు




ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : నవంబర్ 15 ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు వరంగల్, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తులు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, డాక్టర్ కె.పట్టాభిరామారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి 15 నవంబర్ 2025 శనివారం ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టు, నర్సంపేట, పర్కాల కోర్టులలో నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్, వివాహ సంబంధిత కేసులు, మోటార్ ప్రమాద క్లెయిములు, చెక్ బౌన్స్ కేసులు, చిన్న చిన్న వివాదాల పరిష్కారములు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ కక్షిదారులు ఇబ్బందికి గురికాకుండా, రాజీమార్గం ద్వారా తమ సమస్యలను పరిష్కరించే విధంగా వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం త్వరితంగా, ఇరుపక్షాల అంగీకారంతో రాజీ కుదిర్చేలా ఉంటుందని,పరిష్కారానికి వస్తున్న కక్షిదారులకు న్యాయ ప్రక్రియలో అధిక భారం లేకుండా ఉంటుందని, ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో పోలీస్ శాఖ ప్రతినిధులు, న్యాయవాదులు, కక్షిదారులు సమన్వయంగా సహకరిస్తారని, కేసుల పరిష్కారానికి పూర్తిగా సహకరించాలి అని కోరారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను విజయవంతంగా నిర్వహించడంలో మీడియా మిత్రులు భాగస్వాములు కావాలని కోరుతున్నామని,ఈ ప్రత్యేక లోక్ అదాలత్ సమాజానికి, న్యాయవ్యవస్థకు మంచిదని, దీనిని విజయవంతం చేయాలి అని కోరారు.ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో మోంతా తుఫాను వల్ల నష్టపోయిన వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రజలకు చేయూతగా హెల్ప్ డెస్క్ ను న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో సోమవారం రోజున ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# విధి నిర్వహణలో వృత్తి ధర్మాన్ని పాటించిన వారికే సమాజంలో గుర్తింపు

### డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరావు



ప్రజాపక్షం/ఖానాపూర్:వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తూ సమాజాభివృద్ధి కోసం పని చేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరావు అన్నారు. ఖానాపురం మండలంలోని బుధరావుపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కాగిత యాకయ్య పదవీ విరమణ అభినందన సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావు పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగంతో పాటు వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తూ అంకితభావం కలిగి ఉన్న యాకయ్య సమాజంలో గుర్తింపును పొందారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వీర్యం కాబోతున్న క్రమంలో ఉపాధ్యాయులు పట్టుదలతో అంకితభావం, ప్రజల్లో కలిసిపోయి పనిచేసినట్లయితేనే సర్కార్ పాఠశాలలు మనుగడ పొందుతున్నాయన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రభుత్వ నుండి రావాల్సిన అన్ని రకాల రైతులు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న యాకయ్యను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బుధరావుపేట ఉన్నత పాఠశాల పిజి హెచ్ఎం ఆరిఫ్ హుస్సేన్, డిటిఎఫ్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుంటి రామచందర్, బాల కుమార్, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య, యూటిఎఫ్ జిల్లా బాధ్యులు కుమార్, సృజన్, డిటిఎఫ్ ఉమ్మడి జిల్లాల బాధ్యులు జి ఉప్పలయ్య, ఆదిరెడ్డి, నెల్లుట్ల భాస్కర్ మండలాల బాధ్యులు నర్సింహులు, ఎస్‌కే సర్దార్, కొర్ర రమేష్, దార్ల రవీందర్, డి కుమారస్వామి, కక్కెర్ల కృష్ణమూర్తి హెచ్ఎంలు వెంకట్రాం నరసయ్య, కాంతారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలలో లబ్ధిదారులకు భోజనాలు, గుడ్లు పంపిణీ



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ముంపుకు గురైన అమరావతి నగర్, గోపాల్ పూర్ లలోని రెండు అంగన్వాడీ కేంద్రాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి శనివారం సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆహార పదార్థాలకు ఎలాంటి నష్టం జరగలేదని, నీటి ముంపు కారణంగా కొన్ని రికార్డులు జవహర్ కాలనీలో దెబ్బతిన్నాయని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారులకు అక్షయపాత్ర ద్వారా వేడిగా వండిన భోజనాలతో పాటు గుడ్లను ఇంటింటికి తిరిగి అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తంగా ఉంటూ సేవలు అందించాలని అంగన్వాడీ టీచర్లకు జిల్లా సంక్షేమ అధికారి జయంతి సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరద ప్రభావిత ప్రాంతాలలో చిన్నారులకు బాలామృతం, లబ్ధిదారులకు వేడి భోజనం తోపాటు గుడ్లు అందజేస్తున్నట్లు తెలిపారు.

# వరద బాధితులకు చేయూత



ప్రజాపక్షం/ఖిలావరంగల్:వరంగల్ జిల్లా మహేష్‌బాబు యువసేన, వాసవి క్లబ్ వరంగల్ సెంట్రల్ శ్రీ శబరిమల సేవా సమాజ్ గందె నవీన్ అండ్ ఫ్రెండ్స్ యూనిట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం తూర్పు 28వ డివిజన్‌లోని వరద ముంపు ప్రాంతాల్లోని ఎన్‌టిఆర్ కాలనీ బృందావన కాలనీలో 150 కుటుంబాలకు 16 రకాల నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ తహసీల్దారు శ్రీకాంత్, 28వ డివిజన్ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ వరద బాధితులకు ఇటువంటి సహాయం చేపట్టినటువంటి జిల్లా అధ్యక్షులు గందె నవీన్, వారి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ మాట్లాడుతూ ఇటువంటి విపత్తు రావడం ఎంతో బాధాకరమని నా వంతు సహాయం అందిస్తున్నానని, బాధితులకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి



ప్రజాపక్షం/రేగొండ:మండలం లోని తిరుమలగిరి గ్రామ శివారులో ఈనెల 4 వ తేదీ నుండి 8వ తేది వరకు జరగనున్న శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా రూపొందించిన భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. గణపురం సిఐ కరుణాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ఈ ఆడియోను ఆవిష్కరించారు. తిరుమలగిరి గ్రామస్తుడైన వడాల శ్రీనివాస్ రెడ్డి ఈ భక్తి గీతాలను రచించి, స్వయంగా గానం ఆలపించడం విశేషం.వడాల బ్రదర్స్ ఆధ్వర్యంలో మొత్తం రెండు భక్తి గీతాలను స్వామివారికి సమర్పించారు. బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణంలో, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ, యువకులు ఏదో ఒక కలను (నైపుణ్యాన్ని) కలిగి ఉండాలని, యువత అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. భక్తి గీతాలను ఆలపించిన వడాల శ్రీనివాస్ రెడ్డికి మంచి భవిష్యత్తు ఉందని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కె. రాజేష్, బుగులోని జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,జాతర మాజీ చైర్మన్లు కట్ల మధుసూదన్ రెడ్డి, రొంటాల వెంకటస్వామి, తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ సుంకరి మనోహర్, ఆలయ అర్చకులు కూర్మాచలం వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ లక్కం రాములు, రొంటాల రఘుపతి, సుంకరి శ్రీధర్, సిరంగి కిరణ్, గంగాధరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉసిరి తోటలో 108 జంటలతో వనసమారాధన



ప్రజాపక్షం/మహబూబాబాద్:కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని, ఈ మాసంలో ప్రత్యేకంగా సత్యనారాయణస్వామి వ్రతాలు ఎక్కువగా చేసుకుంటారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం కేసముద్రం మండలం బిచ్చానాయక్ తండా గ్రామ పరిధిలోని ఉసిరి తోటలో మహబూబాబాద్ కు చెందిన శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 108 జంటలు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, కార్తిక మాస పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ పాల్గొని వ్రత పూజల్లో పాల్గొని మాట్లాడుతూ ఉసిరి తోటలో సామూహిక వ్రతాలు ప్రధానంగా కార్తీక మాసంలో జరిగే ప్రత్యేక పూజలలో ఒక భాగమని, భక్తిశ్రద్ధలతో కార్తీక మాసం సత్యనారాయణ స్వామి వ్రతాలు, కార్తీక వన సమారాధన, వజభోజనాలు వంటి కార్యక్రమాలు ఈ మాసంలో నిర్వహిస్తూ ఉంటారని అన్నారు. హిందూ సంప్రదాయంలో ఉసిరి చెట్టుకు పవిత్రత, ఆయురారోగ్యం కలిగించే శక్తిగా భావిస్తారని అన్నారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు చుట్టూ సామూహికంగా ప్రదక్షిణలు చేయడం, వ్రతాలు చేయడం ఒక సంప్రదాయంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.

# గంగపుత్ర ఫిషర్‌మెన్ సంఘం అధ్యక్షుడిగా రాధాకృష్ణ

ప్రజాపక్షం/మహబూబాబాద్:మానుకోట గంగపుత్ర ఫిషర్‌మెన్ సంఘం అధ్యక్షుడిగా రాధాకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మానుకోట పట్టణ కేంద్రంలో గల గంగపుత్ర సంఘ భవనంలో ఆదివారం మానుకోట గంగపుత్ర ఫిషర్ మెన్ సంఘం ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా దేశబోయిన రాధాకృష్ణ ప్రధాన కార్యదర్శిగా పోక్కుల శ్రీనివాస్ కోశాధికారిగా దేశబోయిన శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేశబోయిన రాధాకృష్ణ మాట్లాడుతూ గంగపుత్ర సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, సంఘ సమస్యలు పరిష్కరిస్తానని ఏకగ్రీవంగా గెలిపించిన సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల అధికారిగా గుడిబోయిన వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

## ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



ప్రజాపక్షం/నర్సాపూర్: దేశ సైనికుల, బిజెపి పార్టీ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వాక్యాలు చేయడాని నిరసిస్తూ ఆదివారం నర్సాపూర్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బిజెపి నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్, బాల్ రాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు గుండం శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు రాజు, రామ్ రెడ్డి, ఎస్టీ మోర్చా నాయకులు రాములు నాయక్, ఎస్సీ టౌన్ ప్రెసిడెంట్ బబ్బూరి కృష్ణ, నాయకులు నరేందర్, ప్రేమ్ కుమార్, సంజీవరెడ్డి, బాలు, నర్సింగ్ రావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరి క్షేత్రంలో... ఆధ్యాత్మిక సంబురం

ప్రజాపక్షం/గజ్వేల్: తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్రంలో ఆధ్యాత్మిక వైభవం నెలకొనగా, ఆదివారం పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులతో క్షేత్ర సముదాయం కిటకిటలాడింది. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని భక్తులు క్షేత్రానికి విశేష సంఖ్యలో తరలిరాగా, కార్తీక వైభవం సంతరించుకుంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ రవీందర్ గుప్త, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు నేతృత్వంలో ఆలయ సిబ్బంది భక్తుల సౌకర్యాల కల్పనలో నిమగ్నం కాగా, స్వామివారి నామస్మరణతో నాచగిరి, శ్వేతగిరి కొండలు మార్మోగాయి. తెల్లవారు జామునుండే క్షేత్రానికి భక్తులు తరలిరావడం కనిపించగా, సమీప హరిద్రానదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా క్షేత్రంలో పెద్ద సంఖ్యలో సత్యదేవుడి వ్రతాలు వైభవంగా నిర్వహించగా, స్వామి వారి కల్యాణాలు, నిజాభిషేకాలు ఘనంగా జరిగాయి. అలాగే సాయంత్రం మహిళలు, భక్తులచే కార్తీక దీపోత్సవం, ఆకాశ దీపారాధన కన్నుల పండుగగా జరిగింది. కార్తీకదీపాలు వెలిగించి భక్తులు పునీతులయ్యారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కాశీ శివలింగం విగ్రహం అందజేత

ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయంలో ప్రతిష్ఠించుటకు ఆదివారం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు దండెపు ఈశ్వరప్ప పంతులు కుమారుడు దండెపు సంగమేశ్వర్ తన వంతు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు కాశీ నుంచి తీసుకువచ్చిన కాశీ శివలింగ విగ్రహ మూర్తిని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఫౌండర్ నక్క వెంకటేష్ మాట్లాడుతూ, శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం పూర్తయిన వెంటనే ఈ విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్టించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## అమరావతి నగర్ వద్ద రోడ్డు మరమ్మతు పనులు పూర్తి

వాహనాల రాకపోకలు ప్రారంభం

వేగంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులు



ప్రజాపక్షం/హనుమకొండ: హనుమకొండ 100 ఫీట్ల రోడ్డులోని అమరావతి నగర్ వద్ద వరద ధాటి కారణంగా ప్రధాన రహదారి దెబ్బతినగా మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయడంతో శనివారం సాయంత్రం వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఉదయం రోడ్ల పరిస్థితిని పరిశీలించి ఆర్ అండ్ బి శాఖ అధికారులను వెంటనే మరమ్మత్తు పనులు మొదలు పెట్టాలని ఆదేశించగా రోడ్ల మరమ్మత్తు పనులు మొదలయ్యాయి. ప్రధాన రహదారి కావడంతో వరద తాకిడికి దెబ్బతిన్న ఈ రోడ్డు మరమ్మతు పనులను ఆర్ అండ్ బి శాఖ అధికారులు మెటల్, డస్ట్ తో సాయంత్రం వరకు మరమ్మతు చేయించారు. తాత్కాలిక మరమ్మత్తులు పూర్తి కావడంతో కేయూ ఫాతిమా నగర్ వైపు వాహనాల రాకపోకలు మొదలయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు పర్యవేక్షణలో ఆ శాఖ అధికారులు పనులను పూర్తి చేశారు. వరద తాకిడికి అమరావతి నగర్ వద్ద రోడ్డు దెబ్బతినడంతో మూడు రోజుల పాటు ఇటువైపు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ క్షేత్రస్థాయిలో శనివారం ఉదయం సందర్శించి రోడ్డు మరమ్మతులు సాయంత్రానికల్లా పూర్తిచేయాలని ఆదేశించడంతో ఆర్ అండ్ బి శాఖ అధికారులు రోడ్డు పనులను వేగవంతం చేసి పూర్తి చేశారు. ఆర్ అండ్ బి అధికారులు ఉదయ్, గోపికృష్ణ రోడ్డు మరమ్మత్తు పనులు సాగుతుండగా అక్కడే ఉండి పర్యవేక్షించారు. తాత్కాలికంగా పూర్తి చేసిన మరమ్మతు పనులతో మూడు రోజుల తర్వాత వాహనాల రాకపోకలు కొనసాగుతుండడంతో వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు తొలగిపోయాయి.

## పేదల ముఖంలో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ స్వప్నం

కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి



ప్రజాపక్షం/శివ్వంపేట: పేదల ముఖంలో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ సర్కార్ స్వప్నం అని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. ప్రభుత్వం నుంచి మంజూరు అయి మండలంలోనే మొట్టమొదటిగా నిర్మాణం పూర్తి చేసుకున్న సికింద్లాపూర్ గ్రామానికి చెందిన రాచోటి రాములమ్మ, లచ్చాగౌడ్ ఇందిరమ్మ ఇంటిని ఆదివారం రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మంజూరైన ఇండ్లే కాకుండా మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని ఆయన అన్నారు. అతి తొందరలో ఇంటి నిర్మాణం పూర్తి చేసిన రాములమ్మ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ పెద్దపట్లోరి మాధవరెడ్డి, మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా, సుధీర్‌రెడ్డి, గోమారం మాజీ ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్, కుమ్మరి ఆంజనేయులు, గ్రామకమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, లస్కర్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో కొనసాగుతున్న వైద్య శిబిరాలు



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్: వరద ముంపు ప్రాంతాల్లో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. కాజీపేట బోడగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 49వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సృజన, సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య సందర్శించారు. భారీ వర్షాల కారణంగా ఇళ్లలో నీరు చేరి ప్రజలకు బయటకు రాలేదని తెలుసుకొని కాలనీ ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వైద్య సేవలను అందించారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, స్థానిక వైద్యాధికారి డాక్టర్ సృజన స్థానికులకు వివరించారు. వైద్యాధికారి, సూపర్వైజర్ల పర్యవేక్షణలో ఒక్కో బృందంలో ఇద్దరు చొప్పున ఏఎన్ఎంలు, ఆశాలతో వైద్య బృందాలను ఏర్పాటు చేసి కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహించారు. డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య కాలనీలో పలువురు ఇండ్లకు వెళ్లి బాధితులను స్వయంగా పరీక్షించారు. వైద్య సహాయక బృందాలకు 16 రకాల మందులతో కూడిన కిట్లను అందజేశారు. 125 ఇండ్లను సందర్శించి జ్వరం, దగ్గు జలుబుతో బాధపడుతున్న వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డెమో అశోక్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు రాజశ్రీ,స్వరూప, హెల్త్ అసిస్టెంట్లు ప్రసాద్, మధు, అరుణోదయ, సరిత,శారద, పూజ, అనిత,రంజిత్, ఆశాలు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా బీర రామచంద్రం



ప్రజాపక్షం/రామాయంపేట: రామాయంపేట పట్టణ మున్నూరు కాపు బేడ నంబర్ 4వ సంఘం అధ్యక్షుడిగా బీర రామచంద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేమె యాదగిరి అధ్యక్షతన ఆదివారం పట్టణంలోని సీతయ్య గుడిలో ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా కర్ల వెంకటేశం, కార్యదర్శిగా బీర కిషన్, సహాయ కార్యదర్శిగా లాల నాగరాజు, కోశాధికారిగా బీర రాము, ఆడిటర్లుగా బీర బిక్షపతి, బీర బాలచంద్రం, సలహాదారులుగా బీర స్వామి, బీర ఆంజనేయులు, కస్తూరి శేఖర్, అల్లాడి శ్రావణ్, గాజుల రాజులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు బీర రామచంద్రం మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కులసంఘాల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా పూలమాలలు, శాలువాతో సత్కరించారు.

## నల్ల బ్యాడ్జీలతో బిజెపి నాయకుల నిరసన



ప్రజాపక్షం/అల్లాదుర్గం: హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి మోడీ బిజెపి ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ బిజెపి మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వంపై సిఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు మాట్లాడడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాలరాములు మండల నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ నిర్మాణానికి సహకారం



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని ఏదుల్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మతల్లి దేవాలయానికి మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా తనవంతు సహకారంగా రూ. 75వేల విరాళాన్ని ఆదివారం నిర్వాహకులకు అందజేశారు. శ్రీరేణుక ఎల్లమ్మతల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నూతనంగా దేవాలయాలను నిర్మించడం గొప్పదని అన్నారు. నూతన ఆలయాల నిర్మాణానికి తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని అన్నారు. విరాళం అందించిన మాజీ జెడ్పిటిసి మహేశ్‌గుప్తాకు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భూరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, భూరెడ్డి యాదిరెడ్డి, అంజిరెడ్డి భూరెడ్డి మాధవరెడ్డి పాల్గొన్నా రు.

# మండలంలో జోరుగా గుట్కా దందా..!

## యువత, సామాన్యులే వీరి టార్గెట్..
## కొత్త పద్ధతుల్లో కేటుగాళ్ల అమ్మకాలు

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, యువకులు, సామాన్యులు గుట్కాకు బానిసై అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఆస్తులు సైతం అమ్ముకొని ప్రాణాలు సైతం పోగొట్టుకొని తమ కుటుంబాలు అనాధలుగా మిగిలిపోతున్నారని ఆలోచనతో ప్రజలు యువత సామాన్యులు గుట్కా బారిన పడకూడదనే సదుద్దేశ్యంతో ఒక సంవత్సరం పాటు గుట్కా తయారీ అమ్మకాలపై నిషేదిస్తున్నట్లు ప్రభుత్వం జీవో జారీ చేసింది. గుట్కాను తయారుచేసిన, అమ్మిన కఠినమైన చర్యలు ఉంటాయని సంబంధిత శాఖ అధికారులకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. గుట్కా విక్రయదారులు వ్యాపారస్తులు ముం దుగాను మేల్కొని తమ తమ దగ్గర ఉన్న గుట్కా స్టాక్ ను చివరికి కనబడకుండా ఒక చోట నిలువలు చేసుకొని అడిగిన వారికి అధిక మొత్తంలో విక్రయాలు చే స్తూ పావుల పెట్టుబడితో రూపాయి గుంటుతూ లక్షలు సంపాదిస్తున్నారని విమర్శలు వెల్లి వెత్తుతున్నాయి.

**బ్లాక్ మార్కెట్‌లోకి గుట్కా విక్రయాలు..**

గుట్కా ప్యాకెట్లు వినియోగదారులు అడిగిన సందర్భాల్లో రేట్లు పెరిగాయి. అమ్మితే పట్టుకుంటున్నారని ఎక్కువ రేటు అయినా పర్వాలేదని తెప్పిస్తామంటూ కొందరు చెబుతూ ఎక్కువ రేట్లకు అమ్మడం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిషేధం మాట ఏంటో గాని కన్నాయిగూడెం మండలంలో కొందరు కిరాణం వ్యాపారస్తులు మా త్రం పక్క మండలాల నుండి కన్నాయిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో కిరాణం షాపులలో తమ దగ్గర స్టాక్ ని ర్వహించి బ్లాక్ మార్కెట్‌లో భారీగా అమ్మకాలు కొనసాగించడం జరుగుతుంది. ముఖ్యంగా యువకులు సామాన్యులే వీరి టార్గెట్‌గా వ్యాపారం చేస్తూ వారి ఆదాయాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా ఆదాయాన్ని పెంచుకుంటున్నారు.గుట్కావ్యాపారమేప్రధానం అన్న మాదిరిగా వ్యాపారం చేయడం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నా రు.

**అంతా మూగ సైగలతోనే వ్యాపారం..**

గుట్కా దొరికే షాపులలో వినియోగదారులు వచ్చినప్పుడు నిషేధం అమల్లో ఉన్నందున వ్యాపారస్తులు మూగ సైగలతోనే అందించి వ్యాపారాన్ని చేయడం పరిపాటిగా మారింది. ఒక పక్క గుట్కా ఘాటుకు యువకులు సైతం బానిసలై అనారోగ్యం పాలవుతు, కడుపులో నొప్పి, పలు రోగాల బారిన పడుతూ క్యాన్సర్ రూపంలో మరణిస్తున్నారు. వ్యాపారులపై సంబంధిత అధికారులు దాడులు చేసిన విక్రయదారులు ఏమాత్రం భయపడడం లేదని, దీనితో కన్నాయిగూడెం మండలంలో విచ్చలవిడిగా గుట్కా విక్రయాలు జరుగుతున్న నాయి గుట్కా వ్యాపారానికి అడ్డు అదుపు లేకపోవడంతో యువత ఎక్కడ పడితే అక్కడ గుట్కాలు నమిలితే పక్కడ ఉండే వారు ఇబ్బందులు కూడా పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిషేధం ఉన్న గుట్కా అమ్మకాలపై దాడులు నిర్వహించి తగిన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు మహిళలు, యువకుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కలెక్టర్ సారూ..మారోడ్డును బాగుచేయండి!

## గుంతలుగా మారిన వేశాలపల్లి మట్టి రోడ్డు
## చెరువును తలపిస్తున్న రోడ్డు
## భాస్కర గడ్డ నుండి డబుల్ బెడ్రూమ్ వెళ్లే మట్టి రోడ్డు ను మరమ్మతు చేయాలి







**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డ నుండి వేశాలపల్లి, పెద్ద కుంటపల్లి, డబుల్ బెడ్ రూమ్ వెళ్లే దారి వర్షాల వల్ల గుంతల మయంగా మారి చెరువును తలపిస్తుంది. ఈ ప్రాంతంలో 544 నిరుపేద కుటుంబాలు డబుల్ బెడ్ రూములలో నివాసం ఉంటున్నారు. ఈ ప్రాంతం గుండా భాస్కర్ గడ్డ నుండి డబుల్ బెడ్ రూమ్ పెద్దకుంటపల్లి వేషాలపల్లి గ్రామాలకు వెళ్లే అనేకమంది ప్రజలు భాస్కర్ గడ్డ వద్ద 500 మీటర్ల మట్టి రోడ్డు ఉంది. ఈ దారి గుండా రాత్రి పగలు వందలాది ద్విచక్ర వాహనాలు, ఆటోలు అనేకమంది కార్మికులు ప్రయాణికులు వెళ్తుంటారు. వర్షాలు పడడంతో ఈ మట్టిరోడుతో గుంతల మయంగా మారి బండ్లు స్కిడ్ అయి ప్రమాదాలు జరుగుతున్నాయి. వేషాలపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఈ ప్రాంతం నుండి నిత్యం జిల్లా కేంద్రానికి వస్తూపోతూ ఉంటారు. భూపాలపల్లి మున్సిపాలిటీగా మారడం కోసం ఆనాడు ఆ గ్రామాలను విలీనం చేశారు. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విలీన గ్రామాలను అభివృద్ధి చేయడంలో అటు మున్సిపల్ అధికారులు రాజకీయ నాయకులు విఫలమయ్యారు. ఓట్ల టైములో నాయకులు ఈ ప్రాంతంలో ప్రచారాలు నిర్వహించి రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్స్ బాగు చేస్తామని చెప్పి ఓట్లు దండుకొని గెలిచిన తర్వాత ఈ ప్రాంతాల విలీన గ్రామాల అభివృద్ధిని విస్మరిస్తున్నారు. 5వ ఇంక్లైన్ కమాన్ నుండి భాస్కర గడ్డ వేషాలపల్లి గ్రామాలకు వెళ్లే దారిలో ఎలాంటి స్ట్రీట్ లైట్స్ లేక అంధకారంగా మారింది. సింగరేణి, మున్సిపాలిటీ అధికారులు ఈ ప్రాంతం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే దీనిపై స్పందించి భాస్కర్ గడ్డ నుండి వేశాలపల్లి కి వెళ్లే 500 మీటర్ల మట్టి రోడ్డును మరమత్తు చేసి ఈ ప్రాంత ప్రజలకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# హైదరాబాద్‌కు తరలి వెళ్లిన బిసి శ్రేణులు

## వరంగల్ జిల్లా అధ్యక్షుడు, బిసి జెఎసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**ప్రజాపక్షం / నర్సంపేట :** హైదరాబాద్ బంజారా హిల్స్, కళింగ భవన్ లో జరిగే బిసి జెఎసి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లిన బిసి నాయకులు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మేమెంతో మాకంతా రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు అనే నినాదంతో గల్లీ నుండి ఢిల్లీ వరకు బిసి రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉదృతం చేయడానికి, అదే విధంగా బిసి లకు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం సాధించడానికి బిసి జెఎసి ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్ కళింగ భవన్ లో జరిగే రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల నుండి బిసి జెఎసి, బిసి సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగిందన్నారు. బిసి సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు, జెఎసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా కార్యదర్శులు మారబోయిన రాములు యాదవ్, గాదగోని బిక్షపతి గౌడ్ లు, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, దుగ్గొండి మండల జెఏసి చైర్మన్ బండారి ప్రకాష్ ముదిరాజ్ , చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ,బిసి సంక్షేమ సంఘం నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, కందాల వెంకటేశ్వర్లు, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక, చెన్నూరి స్వామి ముదిరాజ్, కొక్కు అశోక్ ముదిరాజ్, మోకిడే శ్రీకాంత్ లతో పాటుబిసి జెఏసి,బిసి సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లిన్నారు.

# నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు

## సిఎం రేవంత్ రెడ్డి భారత సైనికులకు క్షమాపణ చెప్పాలి



**ప్రజాపక్షం/తాండూరు:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆపరేషన్ సింధూర్‌పై దేశ సైనికులపై చేసిన వ్యాఖ్యలు సైనికులను అవమానించడమేనని బిజెపి నాయకులు అన్నారు. సిఎం వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆదివారం తాండూరు మండల కేంద్రంలోని ఐబి సెంటర్‌లో బిజెపి నాయకులు రాస్తారోకో నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సైనికులు తమ కుటుంబాలను వదిలి దేశం కోసం, ప్రజల కోసం రాత్రనకా పగలనకా సేవ చేస్తా ఉంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సేవలను గుర్తించకపోగా, వారిని అవమానిస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే దేశ సైనికులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. భారత ప్రభుత్వం సైనికులతో ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పిన విషయం ముఖ్యమంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఓట్లు వేస్తేనే ప్రభుత్వ పథకాలు కొనసాగుతాయని ముఖ్యమంత్రి మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ ఓటమికి నిదర్శనమని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్, జిల్లా కార్యదర్శి రామగౌని మహీధర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు పులగం తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శులు పుట్ట కుమార్, మామిడి విగ్నేష్, మండల ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీనివాస్, మండల కార్యదర్శి గాదే రాజేశం, మండల నాయకులు ఆవుల చందు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి పరామర్శ

**ప్రజాపక్షం/జనగామ:** కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి కుమారస్వామి గౌడ్ దశదిన కర్మ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులున్నారు. అనంతరం నర్మెట మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గాడే మోహన్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సీంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.1.75లక్షల చెక్కును మృతుని భార్య మరియలమ్మకు అందజేశారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ఆదివారం పంపిణీ చేశారు. కాగజ్ నగర్ మండలం ఈస్గాం గ్రామానికి చెందిన సిరిశెట్టి సత్యగౌడ్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, మంజూరైన చెక్కును ఎమ్మెల్యే హరీష్ బాబు అందజేశారు. అనంతరం, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఈస్గాం గ్రామానికి చెందిన బోర్కుట్ లక్ష్మ ణ్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు. స్థానిక బిజెపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.